భారత రాజకీయపరిస్థితిని గురించి ఇండియాలో నేను అనేకమందితో మాట్లాడాను. నాతో మాట్లాడిన యూవన్మందీ ఒకరు చెప్పింది రెండవవారు కాదనటం మాచి నేను బిగ్గరగా నిట్టూర్పు విడిచాను. అయితే క్రిప్సు రాయబారం యెందుకు విఫలమైందో ఆవొక్క విషయాన్ని గురించి మాత్రం అందరూ యేకీభవించారు. ఐనప్పటికీ, ఈరాయబారం యెందుకు ఫలప్రదం కాలేదో ఆకారణం మాత్రం బయటి ప్రపంచానికి తెలియకుండా రహస్యంగా వుంచబడ్డది. 1942 ఆగస్టు 23 తేది 'న్యూయార్కు టైమ్సు'లో తన రాయబారాన్ని గురించి క్రాసిన వ్యాసంలో క్రిప్సు గారు చల్లగా దీన్ని తప్పించేశారు. వెంటనే భారతదేశంలో, జాతీయ ప్రభుత్వం ఏర్పడవచ్చునని క్రిప్సుగారు భారతనాయకులకు మొదట వాగ్దానంచేసి, తదుపరి ఆ వాగ్దానాన్ని ఉపసంహరించుకోటం వాగ్దాన క్రిప్సు రాయబారాలు భగ్నమైనసంగతి భారతీయులేకాదు, ఇండియాలోని ఆంగ్లేయులు కూడా వొప్పుకున్నారు."

రాయబారాలు విఫలమైన తరువాత రెండురోజులకు, ఏప్రిలు 11 తేదీన, క్రిప్సుతో రాయబారాలు నెరపుమన్నవచ్చిన కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు క్రిప్సుగారి కీక్రిందివిధంగా ఉత్తరం రాశారు: "మొట్ట మొదటిదఫా మీరూ మేమూ కలిసి మాట్లాడినప్పుడు మాతో మీరు చెప్పిన సంగతు లిప్పుడు కాదంటున్నారు, లేక కప్పిపుచ్చుతున్నారు. ఇండియాలో జాతీయప్రభుత్వం స్థాపింపబడుతుందనీ, అది 'కాబినెటు' పద్ధతిని వ్యవహరిస్తుందనీ, రాజప్రతినిధికి జాతీయ ప్రభుత్వానికి గల సంబంధం ఇంగ్లండులో రాజుకూ, అతని మంత్రివర్గానికీ వుండే సంబంధం లాంటిదనీ మీరు నాతో చెప్పారు. (ఎమెరీగారి ఆధిపత్యం కిందవున్న) ఇండియా కార్యాలయాన్ని గురించి యింతేవరకు మీతో ఎవ్వరూ చర్చించకపోయినందుకు మీకు చాలా ఆశ్చర్యం వేసిందనీ, ఈ ఇండియా కార్యాలయాన్ని అధిని వేశాల కార్యాలయానికి అనుబంధంగా చేర్చటంగాని, దానితోకలిపి వేయటంగాని సాధ్యమేనని తమరు వక్కాణించారు ఈవిధంగా మా కండ్లయెదట మీరు చిత్రించిన చిత్రం యావత్తూ, కట్టకడపట మీకూ మాకూ జరిగిన సంభాషణలో పూర్తిగా తుడిచివేశారు.

తానన్నమాటలకు తాను విరుద్ధంగా నడుచుకున్నాడని కాంగ్రెసు అధ్యక్షుడు క్రిప్సుగారిపై మోపిన నేరానికి క్రిప్సుగారేమని సమాధానం యిచ్చారు? ఆజాదుగారు తాము వ్రాసిన ఉత్తరాన్నీ, తనకూ, క్రిప్సుగారికి జరిగిన తక్కిన ఉత్తర ప్రత్యుత్తరాలనూ ప్రచురించటానికి క్రిప్సుగారి అనుమతిని కూడా అవుత్తరంలోనే కోరారు. ఏప్రిలు 11 తేది క్రిప్సుగారు ఆజాద్ గారికి నాలుగు పంక్తులలో ఇలా జవాబిచ్చారు. "ప్రియమైన మౌలానాసాహెబు గారూ! 10 వ తేది నేను వ్రాసిన ఉత్తరానికి మీజవాబు ఇప్పుడే అందింది. అందుకు కృతజ్ఞుణ్ణి. కాంగ్రెసు తీర్మానమూ, మన ఉత్తర ప్రత్యుత్తరాలు మీకిష్టమైనప్పుడు ప్రచురించటానికి నాఅభ్యంతరం లేదు."

ఆజాద్ గనక క్రిప్సు వాగ్దానాన్ని తారుమారు చేసినా, లేక అబద్ధం మాట్లాడినా, "మీరు ఈ వుత్తరం ప్రచురించవచ్చు. కాని, రాజప్రతినిధి టీటోకు అతీతమైన జాతీయ ప్రభుత్వ స్థాపన విషయమై నేను మీతో ఎన్నడూ వాగ్దానము చేయలేదు" అని క్రిప్సుగారు చెప్పి వుండాలి గదా? క్రిప్సు ఆ విధంగా చెప్పలేదు. ఈ విషయమై అజాద్ గారి మాటలను క్రిప్సుగా వెన్నడూ ఖండించనే లేదు. క్రిప్సుగారూ, కాంగ్రెసు నాయకులకూ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఒక కరపత్రంగా ప్రకటించబడినవి. ఆ కరపత్రము నా యెదట వున్నది.

క్రిప్సుకు రహస్యముగా వచ్చిన ఉత్తరువులు

క్రిప్సు భారతనాయకులతో రాయబారాలు జరిపినన్నిరోజులూ, ప్రతిరోజూ రాత్రిపూట ఆరోజున జరిగిన సంభాషణలు సమీక్షించి ఢిల్లీలో ఒక బ్రిటిషు అధికారికి చెప్పటూ వుండేవాడు. ఆ యధికారికీ వాకూ జరిగిన మాటలివి.

"భారత రక్షణమునుంచి ఒక విభాగం తయారుచేయటంలో నాచేతనైనంత తనకు పాటుపడ్డాను. విత్, తరువాత భారత ప్రభుత్వ సభ్యులకూ రాజప్రతినిధికి గల సంబంధ బాంధవ్యాలను గురించీ, రాజప్రతినిధి హక్కులను గురించి, వారు ప్రస్తావించారు" అని ఆయధికారి చెప్పాడు.

"ఏమో, యీసమస్యపైనేనా రాయబారం విఫలమైనది?" అని నే నడిగితిని.

"ఔను, యీసమస్యమీదనే. సందేహం లేదు." అని అధికారి సమాధానం యిచ్చాడు.

కాంగ్రెసు తరపున ఆజాద్, నెహ్రూ, రాజగోపాలాచారిగార్లు రాయబారం నిర్వహించారు. వీరు ముగ్గురూ ప్రత్యేకప్రత్యేకంగా జరిగిన రాయబారాలనుగురించి వాకు చెప్పారు. ఈ ముగ్గురు చెప్పినవానికీ, బ్రిటిషు అధికారి చెప్పినవానికీ ఏమీ భేదంలేక పోయింది. భారతరక్షణను గురించి వుభయులకూ తృప్తికరమైన విధానం కుదరగలదని స్పష్టంగా తేలిన విమ్మట, జాతీయప్రభుత్వానికీ రాజప్రతినిధికీ వుండవలసిన సంబంధాన్ని గురించి అభిప్రాయభేదం ఏర్పడిన స్థితిలో క్రిప్సుగారు హఠాత్తుగా ఇండియాను విడిచిపెట్టి వెళ్లారు అని రాజగోపాలాచారిగారు చేసిన ప్రకటనను 1942 జూన్ 1 వ తేది న్యూఢిల్లీ పత్రికలు ప్రచురించినవి.

ఇండియాలో ఒక గొప్ప బ్రిటిషు మిలిటరీ అధికారితో నే నిలా అన్నాను.

"రాజప్రతినిధి టీటోకు బద్ధంకాని జాతీయప్రభుత్వాన్ని క్రిప్సు తమకు వాగ్దానం చేసినట్లు అజాద్, నెహ్రూ, రాజగోపాలాచారిగార్లు ముగ్గురూ నాతో చెప్పారు. వారివిషయం ప్రాతఃకాలకంగా నాకిచ్చారు మీరు ముగ్గురూ అబద్ధం మాట్లాడారని గాని, ఆయన మాటలను క్రిప్సుగారికి అంటగట్టుచున్నారని గాని నేనంకోను"

అందుకా మిలిటరీఅధికారి అన్నాడట, "క్రిప్సు అటువంటివాగ్దానమే చేసివున్నట్లయితే బ్రిటిషు ప్రభుత్వంయొక్క అధికారులేనిజే అటూ చేసివుండాలి"

అంతట నేనన్నాను:

"భారత నాయకులతో క్రిప్సు జాతీయ ప్రభుత్వాన్ని గురించి చర్చించినవిమ్మట రాజప్రతినిధిన్నీ, వేవెల్ సేనానియన్నూ అందుకు అనుమతి ప్రకటిస్తూ లండనుకు తంతి యిచ్చినట్లూ, లేక లండనులోని బ్రిటిషు ప్రభుత్వమే తన తరాను జాతీయప్రభుత్వ స్థాపనకు ఆమోదించినట్లూ ఒకపదంతివున్నది. ఈ రెంటిలో ఏది జరిగినప్పటికీ, జాతీయ ప్రభుత్వ స్థాపనగురించి చేసిన సూచనను ఉపసంహరించుకొనవలసినదిగా క్రిప్సుగారు ఉత్తరువు చేయబడిరి. అటుతరువాత, జాతీయప్రభుత్వం విషయమై మీరు రాజప్రతినిధితో మాట్లాడుకోండి' అని క్రిప్సు భారతనాయకులకు చెప్పాడు."

బ్రిటిషు జనరలు ఇలా అన్నాడు. "బాధ్యతాయుతమైన జాతీయప్రభుత్వ సూచన చేయటానికి క్రిప్సుగారికి అధికారం లేదు. ఇదీ అసలుసంగతి". క్రిప్సుగారు ఇలాంటి సూచనను భారత నాయకులకు చేయటం అబద్ధమని మాత్రం ఆ అధికారి ఒక్కమాటైనా అనలేదు. మొత్తంమీద నిజమేనని భావం చేశాడు.

తన రాయబారం విఫలమవటానికి ముఖ్య కారణమైన ఈ విషయాన్ని క్రిప్సుగారు బయటపెట్టలేదు. రాయబారం నెరవేరకపోవటానికి కాంగ్రెసూ, హిందూ ముసల్మాన్ విభేదాలు కారణమని క్రిప్సుగారు బహిరంగంగా చాటుకున్నారు. ఐనప్పటికీ క్రిప్సుగారు మొట్టమొదట భారతీయులకు బాధ్యతాయుతమైన కాబినెటు ప్రభుత్వం యిస్తానని వాగ్దానంచేసి, అనంతరం ఆ వాగ్దానం ఉపసంహరించినట్లు రుజువుచేసేందుకు బ్రిటిషు ప్రభుత్వంవారిపద్దనూ, అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వంవారిపద్దనూ, కావలసినన్ని పత్రాలూ, నిదేదికలూ వున్నవి. యుద్ధసమయంలో గొప్ప మార్పులను తలపెట్టగా నిని నీలులేదనే జీవితంపురుబట్టి ఇండియా కిప్పుడు స్వపరిపాలన యివ్వటం అసాధ్యమైనదని అని కాలామంతా వాదించటం నేను చూచాను. ఇందుకు జవాబేమంటే, క్రిప్సుగారు ఇండియాకు వెళ్లినతరోవనే భారతీయులకు వాగ్దానం చేసినది ఇట్టి స్వపరిపాలనే. (సశేషం)

"సింహపురి పత్రిక"

నెల్లూరు, నవంబరు 2:—

ఇటీవల ప్రభుత్వంవారు విధించియుండు ప్రెసు నిబంధనలలోని కొన్ని మరకులు పత్రికావృత్తికి భంగకరమని నిలిపివేయుండిన సింహపురి పత్రిక మరల 1 వ తేదీనుండియు ప్రకటింపబడుచున్నది. (స్వ వి.)

అమెరికా ఎన్నికలు

(1-వ పేజి తరువాయి)

చిత్రంగా ఉంది. 39 సంవత్సరాలు సభ్యుడుగా ఉండి మూడుమార్లదాకా యిప్పుడు పోటీచేయుటంతో రిపబ్లికను అభ్యర్థి ఆయనను ఓడించెను.

తామసు డ్యూయీ విజయం

దక్షిణభాగంనుంచి అంతా డెమొక్రాట్లు గలుపవలసిన చోట తామసు డ్యూయీ రిపబ్లికను పక్షానికి అద్భుతవిజయం కలిగింది. ఆయన న్యూయార్కు గవర్నరుగా ఎన్నుకోబడెను. ఈయనవిజయం అమెరికా రాజకీయ చరిత్రలో గొప్పగా చెప్పదగింది. పీ రిదివరలో గాంగు బస్టంగు జిల్లా అటర్నీగా ఉండేవారు 40 యేండ్లే వయస్సున న్యూయార్కు గవర్నరుగా యెన్నుకొనబడి 20 యేండ్లు ఆపదవిలో నుండెను. మిడిలు టౌన్సులో జన్మించిరి. అక్కడ ఆయన తండ్రి పోస్టుమాస్టరు. ఒక వారపత్రిక సంపాదకుడు తల్లిదండ్రులవంశము యింగ్లీషు సంతతిది.

అధ్యక్షస్థానానికి పోటీ

డ్యూయీగారి విజయంసంపూర్ణమైంది. ఆయనకు యెదురు లేకుండా పోయింది. 1944 లో జరిగే అధ్యక్షస్థానం యెన్నికలకు ఈయన అభ్యర్థిగా నుండదగినవాడయ్యెను. విల్కీగారిని రిపబ్లికన్లు తిరిగి అభ్యర్థిగా నిలుపరు.

న్యూయార్కు ఎన్నిక విశేషం

న్యూయార్కు స్థానానికి రిపబ్లికను తామసు డ్యూయీకి పోటీగా డెమొక్రటికు అటార్నీ జనరలు జాను బెన్నెటు గారిని పెట్టిరి. ఇరువురూ జ్యేష్ఠ అభ్యర్థులవలె యిష్టం లేదు. అయినా జేమ్సు ఫార్లీగారు పట్టుపట్టి పెట్టించారు. ఇపుడు న్యాయాధీశుగారి విజయంతో ఫార్లీగారి ప్రతిష్ఠకాకుండా పూర్వజ్యేష్ఠ అభ్యర్థులని ప్రతిష్ఠకూడా భంగం కలిగిం దనుకుంటున్నారు. ఓడిపోయిన జాను బెన్నెటు తన ఓటమి నంగీకరించి డ్యూయీగారి నభినందిస్తూ పరిపాలనావిజయాన్ని కోరుకు తంతిపంపెను.

రిపబ్లికన్లు ముఖ్యమైన న్యూయార్కు, మిషిగను, కాలిఫోర్నియా, కనెక్టికట్టు రాష్ట్రాల గవర్నరుస్థానాలను జయించి డెమొక్రాట్లకు నీడించిరి.

గెల్చినవారిలో చాలమంది ఐసోలేషనిస్టులు అని చెప్పకొనుచున్నారు.

ఉప్సాసు సతి విజయము

పోకీస్సు అభ్యర్థి రిపబ్లికను హామిల్టను ఫిషు జయించెను. డెమొక్రాటిక్ కాంగ్రెసు అభ్యర్థి ఫ్రెడ్రికాండు హాయిటు ఓటమి ఒప్పుకొనెను.

లైఫ్, టైం అండు ఫార్చ్యూను పత్రికల ప్రచురణ కర్త భార్యా క్లారే ఉప్సాసు ప్రజాప్రతినిధి సభకు కనెక్టికట్ రాష్ట్రపు గ్రీన్విచినుండి యెన్నుకోబడెను.

ఓడిపోయిన 'న్యూడీలు' ప్రముఖులు

సెనెటు యెన్నికలలో ఓడిపోయిన ప్రముఖులలో మారిసు, బ్రాను, స్మాదర్సు, హెర్రింగు, జాన్సను, నీలీ, లీ, ఇ. హెచ్. నూర్ గారలు గలరు.

హెర్బర్టు హూవరు విమర్శ

పూర్వం అమెరికా అధ్యక్షుడుగా ఉండిన హెర్బర్టు హూవరుగారు యెన్నికల ఫలితాలు జూచి మనశ్శాంతి పొందినట్లు కనబడుచున్నారు. "ఈ యెన్నికల ఫలితాల జూచి మనశ్శాంతులు యేమిన్నీ సంతోషింపనక్కర లేదు. ఇప్పుడు అభ్యర్థులుగా ఉన్నవారు రిపబ్లికను, డెమొక్రాటు, లేబరుపక్షానికి దేనికిదైందినా యుద్ధనిర్వహణం సమర్థతతో తీవ్రంగా నడపాలనే యుద్దేశంతోనే ఉన్నారు. ఒకవిధంగా ఆక్షేపణ ఉంది. కాని అది యుద్ధప్రయత్నాలు యిపుడు చేసినవి చాలవు, యింతోధికంగా జేయాలనే గాని యింతోటికాదు. అందువల్ల శత్రువు సంతోషింపనక్కర లేదు."

1940 యెన్నికల ఫలితాలు

1940 నవంబరులో అమెరికాలో యెన్నికలు జరిగినప్పుడు ప్రజాప్రతినిధి సభకు 264 మంది డెమొక్రాట్లు, 162 మంది రిపబ్లికన్లు, ముగ్గురు ప్రోగ్రెసివులు, ఒక ఫార్మరు లేబరైటు, అయిదుగురు ఇతరులు యెన్నుకోబడ్డట్లు విధ్వంసపబడెను.

సెనెటులో 65 మంది డెమొక్రాట్లు, 28 మంది రిపబ్లికన్లు, యిద్దరు ప్రోగ్రెసివులు ఉండిరి.

చీనాయుద్ధము

చంకింగు, నవంబరు 4:—

నేటిరాత్రి చైనా సైనికాధికారులీక్రింది ప్రకటన గావించిరి:—

పశ్చిమ సియాన్ రాష్ట్రము నందలి పాలేపద్ద జపానువారు ఎల్లోనది దక్షిణతీరమునన్న చైనీస్ స్థావరములపై శతఘ్నికలను ప్రయోగించిరి. పదిదాటుటకు జపాను పదాతిదళములు గావించిన ప్రయత్నములను చైనావారు భగ్నమునేసిరి.

మీద విమర్శిస్తు యిట్లు చెప్పిరి: "ఈ యెన్నికల ఫలితాల జూచి మనశ్శాంతులు యేమిన్నీ సంతోషింపనక్కర లేదు. ఇప్పుడు అభ్యర్థులుగా ఉన్నవారు రిపబ్లికను, డెమొక్రాటు, లేబరుపక్షానికి దేనికిదైందినా యుద్ధనిర్వహణం సమర్థతతో తీవ్రంగా నడపాలనే యుద్దేశంతోనే ఉన్నారు. ఒకవిధంగా ఆక్షేపణ ఉంది. కాని అది యుద్ధప్రయత్నాలు యిపుడు చేసినవి చాలవు, యింతోధికంగా జేయాలనే గాని యింతోటికాదు. అందువల్ల శత్రువు సంతోషింపనక్కర లేదు."

1940 యెన్నికల ఫలితాలు

1940 నవంబరులో అమెరికాలో యెన్నికలు జరిగినప్పుడు ప్రజాప్రతినిధి సభకు 264 మంది డెమొక్రాట్లు, 162 మంది రిపబ్లికన్లు, ముగ్గురు ప్రోగ్రెసివులు, ఒక ఫార్మరు లేబరైటు, అయిదుగురు ఇతరులు యెన్నుకోబడ్డట్లు విధ్వంసపబడెను.

సెనెటులో 65 మంది డెమొక్రాట్లు, 28 మంది రిపబ్లికన్లు, యిద్దరు ప్రోగ్రెసివులు ఉండిరి.

ఆరోగ్యమే మహాభాగ్యం!



తగినవాళ్లనే అదృష్టదేవత వరిస్తుంది

..... అంటాడు కృష్ణన్‌బాబు

"ప్రతిరోజు వేలకు వేలమంది డబ్బు పోగొట్టుకుంటారు" అని చెప్తాడు కృష్ణన్‌బాబు. "వాళ్లు నొప్పులు, బాధలను సహించుకుంటారు. మూలుగుతూ పడుకుంటే, రొక్కపు బహుమతులూచ్చే అవకాశాలన్నీ పోతై. మీరుకూడ కిల్లకు మల్లే ఉండకండి!

భాగ్యం కావాలంటే, ఆరోగ్యంగా వుండాలి. ఆరోగ్యంగా వుండటానికి ప్రతిరోజు ప్రొద్దున్నే ఒక అరగ్లాసు టీతోగాని, జెన్నీల్లతో గాని కృష్ణన్ అల్పమోతాదు పుచ్చుకోండి. కృష్ణన్‌లో అరుదైనలవణాలున్నవి. కీటికర్తవ్య మేమంటే శరీర అవయవాలకు చురుకుపుట్టించి, వాటివాటి పనులను సక్రమంగా చేయునట్లు చేయటమే. కృష్ణన్ రక్తాన్ని సశ్రద్ధపర్చి, శరీరంలో వస్తువును తగ్గించు విషాన్ని పోగొట్టుతుంది. మీ కెమిస్టు దగ్గిర గాని, స్టోరు లేక బజారులో గాని ఒక కృష్ణన్ సీసాను తెచ్చుకొని వాడి, మీరు యెంత చురుకుగా ఆరోగ్యాన్ని సంపాదించగలరో గమనించండి."

కృష్ణన్‌కు ప్రపంచంలో అంతటా ఆమ్మకం వుంది. అది 119 వివిధ దేశీయులచే సేవింపబడుతోంది. యే దేశంలోను దీని మాదిరి గుణాలు కలిగింది యింకొకటి లేదు. కృష్ణన్ గుణానికి మర్మమేమంటే, అందులో కలిసి ఆయా లవణాలు సరైన పాళ్లలో కలపబడటమే. కృష్ణన్‌సాల్టు సీసాల్లో పట్టే ముందు ప్రతీలైన వైద్యులు, అది సరైన పాకాన పడిది లేదని పరీక్షిస్తారు.

కృష్ణన్ సాల్టు

టీలో కలిపిన రుచి తెలియదు.

Kruschen Salts

జండు బాలామృతము

తీసింపి అనారోగ్యవంతులుగా నుండు బిడ్డలకిది యమృతమువంటిది. వారికి ఆకలికి వృద్ధిపరచి ఆరోగ్యము నిచ్చును. పిల్లలకు దంతములు మొలచునపుడు కలుగు నొప్పులను పోగొట్టును. కాళ్లుచేతులు శుష్కించి కడుపు పెద్దదిగానున్న బిడ్డలకిది దివ్యౌషధము. జీర్ణించిన జలుబు, దగ్గు మొదలగువాటికికూడ హరించును.

బుడ్డి ఒకటికి రూ. 0—12—0.

జండువారి అసలు ఔషధములు కావలయునని, మీ పట్టణమునందలి జండు ఏజంట్లు వద్దనే దొరకును. లేనియెడల క్రింది రాజధాని యేజంట్లవద్ద దొరకును.

దామోదర్ అండ్ కో., 92, పెరుమాళ్ మొదలివీధి, చిన్నఅమ్మగుడిదగ్గి సౌకార్ పేట, మద్రాసు

బహిష్టు, గర్భము ఏ కారణముచే నైనను 4, 5, మాసములుగా నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్థితుంటి రిజర్వు, భద్రపరచును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.
సంతాన నిరోధము "పర్యతి" గర్భస్థితుంటి రిజర్వు గర్భస్థులగుదురు. ఆరోగ్యమును, చిరకాల సౌఖ్యము ప్రాప్తమగును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తొలకాలకు రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో ప్రాయుము.
KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A.P.M.)Calcutta.
Phone South 808.

ఆకలిగొన్న రోగి ఆహారమునిరాకరించెను

మలేరియా జ్వరపీడితుడు ఏ ఘనాహారము తీసుకొనకపోవడమే ప్రమాదమునకు కారణము. జ్వరపునిమిత్తమునే దుర్బలమైన వర్చస్సాయువులకు పుష్టికరమగు ఆహారము అత్యావశ్యకము. ఆహారము అగత్యమైనప్పుడు బలహీనముగా నుండుటచే ఆహారము జీర్ణమవదు

ఇట్టిస్థితిలో డాక్టరు హార్లిక్సును సేవింపమని చేయుదురు. జీర్ణశక్తికి ఏలాటి హాని గలుగజేయక జీర్ణమై పూర్వపు పటుత్వమును చేకూర్చును. శీతకాలమునందు ఇతర రోగాలురాకుండ కాపాడును.

మలేరియా వృత్యువునుండి తప్పించుకొన్న ప్రజలు హార్లిక్సు సేవనచే స్వల్పకాలములనే దేహదారుఢ్యమును పొందియున్నారు.

హార్లిక్స్

కోల్పోయిన శక్తి చైతన్యములనుచేకూర్చును

షోలాపూరులో బాంబుల ప్రేలుడు

(*)

ఢిల్లీ పోస్టాఫీసుకు నిప్పంటి చు యత్నము

ఉత్తర హిందూస్థాన పరిస్థితులు

పూనా, నవంబరు 4:—

షోలాపూరులో నిన్నను 4 చోట్ల బాంబులు పేలాయి. హరిభాయి దేవకరణ హైస్కూలులో ఒకటిన్ని, డి. ఏ. వి. కాలేజీలో ఒకటిన్ని, కొత్తయింగ్లీషు స్కూలులో ఒకటిన్ని, జే. ఎల్. ఇనాం ఘంటారి హైస్కూలులో ఒకటిన్ని పేలాయి. కొత్త యింగ్లీషు స్కూలు విద్యార్థులలో కొందరికి గాయములు తగిలాయి.

రాహురీలో కోర్టు ఆవరణలో ప్రేలుడు ద్రవ్యములు (కెమికల్సు) కలవక పేలాడనబడెను. పోలీసు దానిని తీసుకొని పోయారు.

బెల్గాంజిల్లాలో శంకేశ్వరములో రామారావు సుబేదారుగారి యింటిని పోలీసువారు సోదా చేశారు. ఆ యింటిలో కొన్ని ఆయుధములున్న వకకాంగ్రెసు జండా యున్నదొరికాయి అప్పుడాయింటిలో రామారావుగారు లేరు. ఆయన కుమారుడున్నాడు. పోలీసువారతనిని అరెస్టుచేశారు.

ఢిల్లీ:

ఢిల్లీ, నవంబరు 4:—

ఢిల్లీలో హిందీభాషలో వెలువడుచున్న విశ్వామిత్ర అనే దినపత్రిక కార్యాలయమును నిన్నను పోలీసువారు సోదాచేశారు. ఆగస్టు 4 వ తేదీ సంచికలలో వక సంచికను వారు తీసుకొనిపోయినారని తెలిసింది.

పోస్టాఫీసుకు నిప్పంటించు యత్నం

చాందనీచౌకులో వున్న పోస్టాఫీసు వద్దకు నిన్నరాత్రి యిద్దరుయువకులు వచ్చారు. వారిలో వకడు అక్కడ కాపలివున్న వానిని కొట్టాడు. వానికి గాయములుతగిలాయి. రెండవ యువకుడు వక ప్రేలుడు వస్తువును పోస్టాఫీసులోకి విసరాడు. వెంటనే భీకరమని పెద్దమంట లేచింది. పోలీసువారు వెంటనే వచ్చి మంటల నార్పేశారు. నష్టమేమి కలుగలేదు. వకనిని అరెస్టుచేశారు.

ఢిల్లీ రాష్ట్రములో ఘెరిసుకు చేరువగావున్న ఫులుగాజీలో వక యింట్లో నేయాని యను బోర్డు ఆఫీసు నున్నదిటు పెటిలు మెంటు బోర్డు ఆఫీసు నున్నవున్నాయి. ఈనెల మొదటితేదీ రాత్రి యీ యిట్లు పూర్తిగా తునుకలబడిపోయింది. పక్కనుండు కేబిలులోను వున్న రికార్డులు సామానులు మొదలైనవన్ని కూడా తునుకలబడిపోయినాయి.

ఆనాడు రాత్రి ఫులుగాజీలో ఒక సారాదుకాణములో కూడా మంటలు లేచాయి. మంటలను దుకాణదారులు వెంటనే ఆర్పేసినందున అధికమైన నష్టం కలగలేదు.

ఫులుగాజీలో స్టేషనరోడ్డులో వున్న ఒక గొప్ప కాఫీహోటెలులోని వంటశాలలో అక్టోబరునెల 31 వ తేదీ రాత్రి మంటలు లేచాయి. స్టిరపుపంపుల సహాయముతో ఆ హోటెలులోనివారు మంటలను వెంటనే ఆర్పేశారు.

బెంగాలు:

కలకత్తా, నవంబరు 3:—

ఢక్కాజిల్లాలో సుత్రాపూరులో పోలీసుస్టేషను హవాలా ఆఫీసరు యింటిలో నిన్న ప్రొద్దున్న ఒక నాటుబాంబు కనబడెను. పోలీసువారు దానిని నిరపాయకరముగా చేశారు.

ఢక్కాలో ఖాదీ భాండారమును పోలీసువారు వశపరచుకొని దానికి సీళ్లు వేశారు మొన్నను అది మళ్ళీ తెరవబడెను. పోలీసువారు దానిలోవున్న ఖద్దరుబట్టలు మొదలైనవాటి నన్నిటిని తీసుకొనిపోయినారు.

ఆచార్య రంగా అరెస్టు

నంద్యాల అడ్వొకేటు అరెస్టు

మరికొన్ని అరెస్టులు-సోదాలు

(మా విలేఖరుల వద్దనుండి)

చీరాల, నవంబరు 4:—

ప్రొ॥ ఎన్. జి. రంగాగారిని యీ సాయంకాలము నిడుబ్రోలులో బాపట్ల సర్కిల్ పోలీసు సబు యిన్‌స్పెక్టరుగారు అరెస్టుచేసి, పొన్నూరు సబు మేజస్ట్రేటుగారి వద్ద రిమాండుకై హాజరుపెట్టిరి.

నంద్యాల అడ్వొకేటు అరెస్టు

నంద్యాల, నవంబరు 4:—

ఈ పురమందలి అడ్వకేటు యొకనుకాంగ్రెసు ప్రముఖులున్నూ యగు శ్రీయుతమల్లు సుబ్బారెడ్డి బి. ఏ. బి. ఎల్. గారిని నిన్నటి సాయంత్రమున స్థానిక అసిస్టెంటు జిల్లాపోలీసు సూపరింటెండెంటు అగు శ్రీ ఆర్. యం. మహదేవన్ గారు, నంద్యాల కోయిలకుంట్ల పోలీసు సర్కిల్ యిన్‌స్పెక్టర్లతోను, పలువురు సబ్ యిన్‌స్పెక్టర్లతోను, రిజర్వు పోలీసుదళముతోను వెళ్లి ఇండియారక్షణక్రింద అరెస్టుజేసిరి. శ్రీయుత సుబ్బారెడ్డిగారి గృహమును సోదాజేసిరిగాని ఆక్షేపణకరమగు కాగితములెవ్వియును దొరకలేదు.

సంయుక్త రాష్ట్రములు:

అలహాబాదు, నవంబరు 4:—

అలహాబాదులో అలహాబాదుజిల్లా కాంగ్రెసుసంఘం అధ్యక్షుడు సర్దారు నర్మదాప్రసాద సింగారి భవనమునకు చేరిన శాలలను పోలీసువారు సోదాచేశారు. వక హిందీ టైపురైటింగు యంత్రమును, సైక్లోస్టయిలు స్టెన్సిలు కాగితమును, సిరాను తీసుకొని పోయినారు.

విశ్వవిద్యాలయం హాలువైఖెండాలు

లక్నోలో లక్నో విశ్వవిద్యాలయము ఆవరణలోవున్న బెన్నెటు హాలుమీదను, వైస్‌ఛాన్సలరుఆఫీసుమీదను, గ్రంథాలయము మీదను మొన్నకొందరువిద్యార్థులుకాంగ్రెసు జండాలను లేవనెత్తారు. ముస్లిం విద్యార్థులు నిన్నను బెన్నెటుహాలుమీద ముస్లిం లీగు జండాను లేవనెత్తారు. హిందూ విద్యార్థులు యీభవనము లన్నిటిమీదను యీ వాళ ప్రొద్దున్న హిందూమహాసభ జండాలను లేవనెత్తారు. ఈ మూడు పార్టీల జండాలున్న నేడు బెన్నెటుహాలుమీద యెగురుతూ వున్నాయి. ఈ మూడుపార్టీలవిద్యార్థులున్ను అప్పుడు తమ తమ హెచ్చరికలను కేక వేశారు.

గరహవాలుజిల్లాలో చామోలీ-నగనాథ రోడ్డులో సీరోపనివద్ద వున్న ఫారెస్టుడాకు బంగళాను యెవరో నిప్పుపెట్టారు. పైకప్పు, ద్వారములు- కిటికీలు మొదలైనవన్ని తగలబడిపోయాయి. ఒకనిని పోలీసువారు అరెస్టు చేశారు.

చామోలీలో పోస్టాఫీసులో కిరసనాయిలులో ముంచి నిప్పంటించిన ఒక గుడ్డ నెవరో పడేశారు. ఒక పోస్టలు బోర్డును ఎఫ్. ఏ. రోడ్డులో వకమూల పడేశారు.

ఉత్తరగరహవాలులో పదిమందిని దే. ర. చట్టం 129 సెక్షను క్రింద పోలీసువారు అరెస్టుచేశారు.

గతవారములో మీర్జాపూరులో వకసినీ హాలులో వక బాంబు పేలింది. ఆరు సరికి కొద్దిగా గాయములు తగిలాయి. రెండురోజుల తరువాత ఆసినీమాలోనే మరి వక బాంబు పేలింది. అటుతరువాత పోలీసు స్టేషనువద్ద ఒక నాటుబాంబు పేలింది పోలీసువారు చాలామందిని అరెస్టుచేశారు.

మీర్జాపూరులో చాలా యిళ్లగోడలకు యెవరో అక్రమపోస్టరులను అతికించారు.

సరిహద్దు రాష్ట్రం:

పెషావరు, నవంబరు 4:—

"12 మంది రెడుషర్టు వలంటీరులు యిటుపైని తాము సరిగా ప్రవర్తిస్తామని పూచీకత్తులు నిచ్చినందున వారిని వదిలివేశారు." అని సరిహద్దురాష్ట్రం దొరతనము వారు ప్రకటించారు.

గుజరాతు:

అహమదాబాదు, నవంబరు 4:—

అహమదాబాదులో జిల్లాకోర్టుకు ఎదుట వున్న పోస్టాఫీసువద్ద యీవాళ పొద్దున్న ఒకనాటుబాంబు పేలింది. కొద్దిగా నష్టం కలిగింది. మనుష్యుల కెవరికి గాయాలుతగలలేదు.

ఈవాళ అహమదాబాదు రైలుస్టేషను వద్ద మీటరుగాజులైనుమీద వున్న ఒకఫస్టు క్లాసు ప్రయాణికులబండికి యెవరో నిప్పుపెట్టారు. రైల్వేపనివారు మంటలను వెంటనే ఆర్పేశారు. అప్పుడు ఆబండితేలుపులు మాయబడి యుండెను.

ఖాడియాలో మ్యునిసిపలుస్కూలుమీద కొందరు రాళ్లు విసిరారు. కొంత నష్టం కలిగింది.

ఇండ్లసోదాలు

ఇచటి ఒక మిల్లుయజమానియగు శ్రీయుత యలుకూరు ఎల్లయ్యశెట్టి గారి గృహము సోమవారంమధ్యాహ్నమున, యిచటి పోలీసువారిచే సోదా గావింపబడెను. సోదాసమయమున శ్రీయుత ఎల్లయ్యశెట్టిగారు యీపురమున లేకుండిరి. యింటియందు కొన్నికాగితములను పోలీసువారు స్వాధీనపర్చుకొనిరి. శ్రీయుత ఎల్లయ్యశెట్టిగారిని సోమవారం సాయంత్రమున కర్నూలునం దుండగా అరెస్టుగా వించి పోలీసువారు నిన్నటి సాయంత్రమున యిచటికి జెచ్చిరి.

శ్రీయుతులు సుబ్బారెడ్డి, ఎల్లయ్యశెట్టిగార్లను నేటివుదయమున స్థానికస్పెషనరీ సబ్ మేజస్ట్రేటు అగు శ్రీయుత యం. శేషయ్యగారి యెదుట హాజరుపర్చగా, వారు 15 రోజుల రిమాండుకు వుత్తర్వుజేసిరి. ఇండియా రక్షణచట్టము రూలు 129 క్రింద పైయిరువురిని డిటెయిన్ జేయుదురని తెలియుచున్నది.

ఆళ్లగడ్డయందలి కాంగ్రెసువారు లగు శ్రీయుత సోమల చిన్నసుబ్బారెడ్డి, కైపలక్ష్మీనారాయణగార్ల గృహములు సోమవారంరోజున ఆళ్లగడ్డ పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరు యగు శ్రీ యం. సత్యనారాయణగారిచే సోదా గావింపబడెను. ఆక్షేపణకరమగు కాగితము లెవ్వియును దొరకలేదు.

బెజవాడకేసుల విచారణ

బెజవాడ, నవంబరు 3:—

పువ్వులూరుస్టేషను తగులబెట్టిరని తెచ్చిన కేసులో ఇదివరకు రిమాండునందున్న గొంది కోటీశ్వరరావు, గుళ్లపల్లి లక్ష్మయ్యగార్లు కాక అనుమోల కోటీశ్వరరావు, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తిగార్లను అరెస్టుచేసి సబుజైలునందు వుంచిరి. ఇందు మిక్కిలినేని రాధాకృష్ణమూర్తిగారిని ఇదివరకు అరెస్టుచేసి కొన్నిరోజులు సబుజయిలునం దుంచి వదలివేసి తిరిగి ఇప్పుడు అరెస్టుచేసిరి. ఈ కేసునందు ఇంకను అయిదుగురు ముద్దాయిలు దొరకవలసియున్నదని తెలియుచున్నది.

పునాదిపాడు హైస్కూలు తగులబెట్టిరను కేసునందు పర్వతసేని రామారావుగారికి జామీను ఇవ్వబడెను.

ముద్దాయి పరారీ

జగ్గయ్యపేట ప్రేలుడుకేసు నిన్నటి రోజున వాయిదా నిమిత్తం ముద్దాయిల నందరను సబుజైలుకు కోర్టుకు తెచ్చిరి. ఆ కేసు తిరిగి వాయిదావేయబడిన తరువాత ఈ ముద్దాయిలను ఇతర రాజకీయ కేసులలో ముద్దాయిలను సబుజైలుకు తీసుకు వెళ్లుచుండగా దారిలో బిసెంటురోడ్డు వద్దకు వచ్చిన తరువాత జగ్గయ్యపేట కేసులో ముద్దాయియగు డాక్టరు కే. శోభనాద్రిగారు పోలీసుకాపలాలో నుంచి తప్పించుకొని పారిపోయిరి. ఇంతవరకు దొరకలేదు. వీరినిగురించి వెతుకుచున్నారు.

డిఫెన్స చట్టంకింద శిక్ష

మార్కాపురం, నవంబరు 3:—

నిన్నటిదినము స్థానిక సబ్‌డివిజనల్ ఫస్టక్లాసు మేజస్ట్రేటు శ్రీ ఎన్. కృష్ణస్వామిగారు కంభం తాలూకా అనుములపీడువాస్తవ్యులు శ్రీ పాపగట్ల నారాయణరెడ్డి అను వారు ఆక్షేపణీయములగు కరపత్రములను పోస్టుద్వారాపై ఉద్యోగులకు పంపిరనే నేరముపైన దేశరక్షణచట్టం 38 (1) సి.తో చదువబడు 38 (5) రూలుక్రింద ఆరు మాసముల కఠినశిక్షను విధించి 'సి' క్లాసు నిచ్చుచూ తీర్పుచెప్పిరి.

ప్రాసిక్యూషన్ తరపున గిద్దలూరు సర్కిల్ యిన్‌స్పెక్టరు, గిద్దలూరు సబ్ మేజస్ట్రేటు అనుములపీడు గ్రామమునకు చెందిన వారు విచారింపబడిరి.

ముద్దాయిఅగు శ్రీ రెడ్డిగారుకూడ నేరము చేసితి నని ఒప్పుకొనెను.

మార్కాపురంలో సోదాలు

స్థానిక పోలీసు సర్కిల్ యిన్‌స్పెక్టరు శ్రీ కె. మహానందిగారు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుల రిజర్వు పోలీసుదళ సహాయముతో అక్టోబరు 30 తేది ఈపురపంచాయతీ బోర్డు అధ్యక్షులును, కర్నూలుజిల్లా బోర్డు సభ్యులును అయిన శ్రీ పి. విశ్వనాథరావు, తాలూకా కాంగ్రెసు కార్యదర్శులైన శ్రీ గోనుసుంట్ల అల్లూరయ్య గుప్తగార్ల గృహములను రెండవమారు సోదాచేసిరి. కాని ఆక్షేపణకరములైన వేవి దొరకలేదు. సోదాల సమయమందు శ్రీ విశ్వనాథరావు, అల్లూరయ్య గుప్తగార్లు లేరు.

ఈపట్టణమునకు సమీపమునన్న వేముకోట గ్రామమందు కర్నూలు జిల్లా బోర్డు సభ్యులైన శ్రీ జె. వెంకటరెడ్డిగారి గృహమునుకూడ మొన్నటిదినమునాడే పోలీసువారు సోదాచేసిరి. కాని యేవియును కొరుకలేదు.

డోన్‌లో శిక్షలు

పత్తికొండ, నవంబరు 4:—

2 వ తేదీన పత్తికొండ, శ్రీ. హెచ్. కరణం శ్రీరాములుగారికి 6 మాసములు శ్రీ కే. చంద్రమౌళిగారికి 2 సంవత్సరములు శ్రీ. డోన్ డిప్టీ కలెక్టర్ గారు కఠినశిక్ష విధించినట్లు తెలియుచున్నది.

ఈశ్వర్ గనోక్నోల్ అన్నిచోట్ల దొరకును
అన్నిసెగలను అద్భుతముగా తగ్గించును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

ప్రకటన

శ్రీ రాజా రంగయ్యప్పారావు బహద్దరు ఉన్నత పాఠశాలా పూర్వ విద్యార్థి సంఘ రజతోత్సవ సంచికకు అనుబంధముగా "పూర్వ విద్యార్థులలో ఎవరెవరు?" అని యొక పుస్తకము ప్రకటించుచున్నాము. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు తమ ప్రస్తుత నివాసము, యోగ్యత మున్నగు విశేషములు సంగ్రహముగా వ్రాసి ఈ నెల 15-వ తేదీలోగా పంపగోరెదము.

మాధవాచార్యులు, ఎం. ఏ.,
సంపాదకుడు.
మాధవీదు,
3-11 42.

కంబైండ్ డబ్లియు. ఎ. ఆర్. పి. సి. & ఎ. ఆర్. పి.

ప్రదర్శనము

గవర్నమెంటు మహమ్మదీయ కాలేజి, మాంటురోడ్.

4.11.42 తేది బుధవారం సాయంత్రం 5 గంటలకు ఘనతవహించిన లేడీహోప్ గారిచే ప్రారంభోత్సవము జరుపబడినది.

ఈ ప్రదర్శనము దిగువ తెలిపినవేళలలో ప్రజలెల్లరు చూడవచ్చును.

నవంబరు 5 వ తేదీన	ఉదయం 8 గం॥ మొదలు 11 గం॥ వరకు సాయంత్రం 3 గం॥ మొదలు 8 గం॥ వరకు
నవంబరు 6 వ తేదీన	ఉదయం 8 గం॥ మొదలు 11 గం॥ వరకు సాయంత్రం 3 గం॥ మొదలు 8 గం॥ వరకు
నవంబరు 7 వ తేదీన (స్త్రీలకు మాత్రమే)	ఉ॥ 10 గం॥ మొదలు 11 గం॥ వరకు సా॥ 3 గం॥ మొదలు 6 గం॥ వరకు
నవంబరు 8 వ తేదీన ,,	ఉ॥ 8 గం॥ మొదలు 11 గం॥ వరకు సా॥ 3 గం॥ మొదలు 8 గం॥ వరకు

సంగీతం, ఎ. ఆర్. పి. ప్రదర్శనాలు ప్రతి సాయంత్రము జరుగును.

ప్రవేశము ఉచితము

సరియైన నకలు

జయపురం,
20-10-42.

మహారాజశ్రీ,

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ

శెక్రటరీగారి దివ్యసముఖమునకు—

అయ్యా,

క్లయిము నెం. 13633 రు గురించి

పైనెంబరు పట్టాక్లయిమును తమ కంపెనీ మేనేజిమెంటువా రతిక్షిప్రతతో పరిష్కారంచేయించినందులకు చాలా సంతసించుచూ నాయొక్క అభినందనములు యిందుమూలముగా అర్పించుకొనుచున్నాను. సదరు పైపట్టా పాలసీదారులయిన లేటు మారోజు పార్వతమ్మగారు తే 20-7-42 దీని గతించినారు. అది తమకు తెలియజేసిన పైని, నాయొక్క జాలముచే యీశోధనకరికి సమముగా మూడు మాసములైనది. నాయొక్క కోరికప్రకారం తాము మనియార్డరు ద్వారా అంపిచిన పట్టాతాలూకు భీమా మొత్తం వెయ్యిరూపాయిలున్నూ, లాభములు పది హేనురూపాయిలున్నూ, అందినవి.

ఆంధ్రదేశములో స్థాపింపబడిన యీ సంస్థను శ్రీ భగవంతునిదయచే దినదినాభివృద్ధి గాంచుచున్నది. ఇంత త్వరితముగా పెటిలుమెంటుచేయు సంస్థలు కొలదిమాత్రం కలవు. అందులో నిది ఒకటియై పేరుప్రఖ్యాతులు గాంచినందులకు ఆంధ్రదేశీయులందరు గర్వింపదగిన విషయము. నేనుకూడా వక వెయ్యిరూపాయిలకు యీ వచ్చే డిశంబరు నెలాఖరులోగా ఒక పట్టాను తీసుకొనుటకు నిశ్చయించుకుంటినని తెలియపరచుటకు నాయొక్క ఆనందమును తెలియపరచుకొనుచున్నాను.

చిత్తగించవలెను,
(సం.) లంకలపల్లి నారాయణమూర్తి.

SAKTI OUSHADHALAYA—DACCA.
అధ్యక్షుడు మధురబాబూగారి
శక్తి ఔషధాలయ—ఢక్కా

మా మందులను వాడి వాటియొక్క స్వాస్థ్యదనమును తెలిసికొనుడు

సంబాధ్యరిష్ట: రక్తమును శుద్ధిపర్చు శ్రేష్టమగు మందు—అస్వస్థమును గట్టిచేయును—కారిజమునకు చురుకు గల్గించును చర్మవ్యాధులను మరియు గజేరియా, మేహము మొదలగు ముఖరోగములను మాన్పును స్వచ్ఛమైన వనమూలికలతో తయారుచేయబడినది. సీసా రు 1-0-6

అశోకారిష్ట: స్త్రీలకు శ్రేష్టమైనఔషధము-ఋతుకాలమును సరిచేయును-కొప్పిని తగ్గించును. గొడ్రాలితనమును పోగొట్టును. సీసా రు 1-0-6

చ్యవనప్రాశ: బలహీనతను, వృద్ధాప్యమును పోగొట్టి దిగ్గు, ఉబ్బసము, క్షయను దూరుర్చును—ముదుసలులకు, బలహీనులకు శ్రేష్టమైన ఔషధము.
సేరు (64 తులములు) రు 4-2-0

మకరధ్వజ: మంచి అనుభూతములతో వాడిన అన్ని బంగారిమందులతో) వ్యాధులను మాన్పును. తులము రు 5-8-0

నర్గుణ బాలిజారిత మకరధ్వజ: మామూలు దానికన్న బలమైనది. మంచి మంచు. తులము రు 11-0-0

సిద్ధ మకరధ్వజ: బలప్రవర్ధకౌషధము— ఏ కారణము వల్ల కల్గిన బలహీనతనైనను దీర్చు వ్యాధులను, నాడీ బలక్షయము, నపుంసకత్వము మొదలైనవి పోగొట్టును. తులము 1-టికి రు 27-8-0

వసంత కుసుమాకర రసము: శుక్ల, మూత్రవ్యాధులను మరియు అతియోగ్రవ్యాధులను పోగొట్టును- కమనుగా చక్కదనము తెగ్గించును 7 మాత్రలు రు 4 2 0

బ్రాంచీలు: ఇండియా బర్మా అంతటను కలవు.

మద్రాసు బ్రాంచి: 157, బ్రాడ్వే, జి. టి. మద్రాసు

ఆంధ్రదేశమంతటను స్టాకిస్టులు కలరు.

మేనేజింగ్ ప్రొప్రైటరు:—మధురమోహన్ మహోపాధ్యాయ చక్రవర్తి బి. ఏ.
ప్రొప్రైటర్లు:-మధురమోహన్, లాల్‌మోహన్, ఫణీంద్రమోహన్ ముఖోపాధ్యాయ చక్రవర్తి.
సెట్లూరులో యేజంటుకావలెను.

మీకు యీ మంచి అవకాశాన్ని కలుగజేస్తున్నాము. దాన్ని ఉపయోగించుకుని మా గ్యారంటీ బహుమతులను గెల్వండి.

మీలో ప్రతి ఒక్కరున్నూ రు. 2000/-ల మొత్తము బహుమానమును సరాసరి పొందగల పోటీ ఇది ఒక్కటే.

నిబంధనలను వివరములను జాగ్రతగా చదవండి.

పోటీ నెం. 41.) (ఆఖరు పోస్టింగ్ తేదీ 25-11-1942.

THIS CROSS DIGIT COMPETITION HAS BEEN LICENSED BY THE COLLECTOR OF BOMBAY UNDER LICENSE NO.9 DATED 13th DEC.40.

అన్ని సరియైన 20 ప్రైజులు పంచబడును.

ఈ దిగువ ప్రైజులన్నియు ఆయాగెల్చువారులకు గ్యారంటీ చేయబడినవి. వసూలును బట్టి అవి యెన్నడు మారవు.

బొంబాయి ఇండియన్ బ్యాంకు లిమిటెడ్‌లో డిపాజిట్టు చేయబడిన మా సీల్డు సొల్యూషనుతో సరిగా నుండు అన్ని సరియైన సొల్యూషను పంపు ప్రతివారికి అన్ని సరియైనబహుమతులు రు. 2000/-

ఎక్కువ ఎంట్రీలను పంపువారికి ప్రత్యేకబహుమానము రూ. 500/-లు యివ్వబడును

రూ. 100/-ల బహుమతి యే రెండుమర్తుసలైన సరిగానున్న ప్రతివారికి
రూ. 20/-ల బహుమతి యే 1 వరుసయైన సరిగానున్న ప్రతివారికి
రూ. 5/-ల బహుమతి మొదటి రెండు అడ్డపుఅంకెలు సరిగానున్న ప్రతివారికి

ఈ చదరములో 9 మొదలు 24 వరకు గల అంకెను వాడి వేసిన అంకె మళ్లీ వేయకుండ, ప్రతికాలము వరుసయున్ను, రెండు హైమూలు కూడిన మొత్తం 66 వచ్చునట్లు కూర్చవలెను.

ఆఖరు పోస్టింగు తేదీ 1942 నవంబరు 25

అన్ని ఎంట్రీలు 1942 సం॥ నవంబరు 25-వ తేదీవరకు తీసుకొనబడును. తర్వాత వచ్చిన యేయెంట్రీగాని విచారింపబడదు. ఫలితములు 1942 సం॥ డిశంబరు 15-వ తేదీన పోటీదార్లకు పంపబడును. ఫలితములు చేరనిచో ఒక వారము రోజులలోగా మాకు తెలియపర్చవలెను

ప్రవేశరుసుము:— ఒక యెంట్రీకి 1 రూపాయి, 3-కి రూ 2/- లు. 8-కి రూ 5/- లు

నిబంధనలు:— పైన చెప్పిన చేటుప్రకారం తెల్లకాగితంమీద ఎన్ని జవాబులైనను పంపవచ్చును. గసుము, మనిఆర్డరు లేక ఇండియన్ పోస్టలు ఆర్డరుద్వారా పంపి, యం. ఓ. రసీదును యెంట్రీలతో పంపవలెను. ఈపోటీలో అన్నీ సరియైన ప్రైజులు గెల్చువారి సంఖ్యనుబట్టి పంచిపెట్టు మొత్తము రు. 40,000/- లకు హెచ్చుగాని తగ్గగాని యుండును. మా సీల్డు సొల్యూషనులోని ప్రతి అరకు, సంఖ్యకు సరిగా నున్న సొల్యూషను మాత్రమే సరియైనదిగా పరిగణింపబడును. మీరు పంపే యెంట్రీలకు వరుస నెంబరు వేసి అందులోపంపే ఎంట్రీలమొత్తము సంఖ్యను తెలుపుడు. Write your name, address and entry figures clearly in English only. ఫలితములకు ఎంట్రీలతో చీటీ అంటించిన మీ అడ్రెసు వ్రాసిన కవరును పంపవలయును. ఈ ఊళ్లోవుండు వారు ఎంట్రీను గం. 12, గం. 2 ల మధ్య మా ఆఫీసులో యిచ్చి రసీదు పొందవచ్చును. ఈ పోటీకి సంబంధించిన విషయము లన్నిటిలో మేనేజరు నిర్ధారణే కడపటిది. అదే న్యాయరీత్యా బద్ధమైనది.

Sealed Solution to Contest No. 39.

ఇది ప్రవేశమునకు ముఖ్యమైన మరతు.

1st Row	20	8	21	9
2nd Row	10	13	16	19
3rd Row	17	22	7	12
th Row	11	15	14	18

మీ జవాబులను, రుసుమును పంపు విలాసం.

The Manager,
The National Distributing Co.
Mherwan Building, (A.P.D.) Sir Pherozeshah Mehta Road, Fort, BOMBAY.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.